# విషయ సూచిక


I. వ్యాసోన్నతాలు - ప్రొ. యస్. శరత్ జ్యోత్స్నారాణి vii

1. వచన భాషోద్యమం - గిడుగు రామమూర్తి - పి. ఉషారాణి 1
2. 'సొరాజ్జెం' నవలలో గ్రామీణ కుల వ్యవస్థ - డా॥ కాకాని సుధాకర్ 11
3. తెల్ల మబ్బులు కవితా సంకలనం - విశ్లేషణ - కె.వి. పద్మావతి 22
4. అభ్యుదయ కవిత్వం - మానతావాదం - డా॥ గుండిమెడ శ్రీనివాసరావు 35
5. నన్నయ కవితా వైభవం - దొప్పలపూడి సుజాత 48
6. ఆధునిక సాహిత్యం -'స్త్రీ' పాత్రచిత్రణ - డా॥ జి. అనిత 51
7. సత్యహరిశ్చంద్ర నాటకం - భార్యాభర్తల బంధం - డా॥ గరికపాటి హరిబాబు 56
8. శ్రీకాకుళం జానపద కళారూపాలు - డా॥ పప్పల వెంకటరమణ 62
9. అన్నమయ్య షడ్విధ శరణాగతి - హరితభట్ల పెనుమర్తి 68
10. డా॥ కాలువ మల్లయ్య గారి కథ 'వైరుధ్యాలు' - అంబేద్కర్ ప్రభావం - మొండితోక సంగీతరావు 75
11. ఎల్లమ్మ గేయకథలో పూజా విధానం - ధారవత్ సంతోష్ కుమార్ 82
12. యం.ఆర్ అరుణకుమారి కథల్లో బాలికల సమస్యలు - డా॥ గుమ్మనూరు ఉషారాణి 87
13. రాసాని కథలు - మనస్తత్వ చిత్రణ - డా॥ ఓ. శ్రీహరి 99

# యం. ఆర్. అరుణకుమారి కథల్లో బాలికల సమస్యలు

- డా॥ గుమ్మనూరు ఉషారాణి,

**జీవితం దేవతల దరస్మితం / చిన్నారీ! పెదవిమీద సింగారించు / కలతవద్దు కొలతవద్దు / అలసట అలజడివద్దు బాల! / అపుడు / బ్రతుకే లలిత లలిత లతాంతమాల.** (అమృతం కురిసిన రాత్రి – తిలక్)

భగవంతుని సృష్టిలో వసివాడని మొగ్గలు పిల్లలు. అమాయకత్వం, ఉత్సాహం, నవ్వులవెన్నెలలు, ముద్దులు మూటగట్టే మోములతో చూసిన ప్రతివారి మనస్సు ఆనందమయం అయ్యేలా చేయగలిగే ఇంద్రజాలికులు. వారి ఆనందానికి ఎల్లలుండవు. మనస్సుల్లో కల్లలుండవు. చీకూచింతాలేకుండా సాగిపోవాల్సిన వారి జీవితాలు కూడా నేటి కుత్సితమైన మనుషులున్న సమాజంలో సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయి. అబ్బాయిలు ఎదుర్కొనే సమస్యలు ఒక రకమైతే, అమ్మాయిలు పుట్టకముందు నుండే గర్భస్థశిశువు ఆడపిల్లయితే భూమ్మీదకు తేవాలా? వద్దా? అన్న ప్రశ్నతో ఉనికి వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతోంది. ఒకవేళ తండ్రి ఎలాగో విశా.....ల హృదయంతో సమ్మతించి భూమి మీదకు రానిచ్చినా.. సమాజం, సంప్రదాయం ఆమె చుట్టూ ఆంక్షల కోటలను నిర్మిస్తాయి. ఆ(డ) పిల్ల ఎదుగుతున్నకొద్దీ రాబందుల్లాంటి మగమృగాల చూపుల ఈటెలు పిరి దేహాలను చీలుస్తుంటాయి. "గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు" యవ్వనంలో